

హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, తదితరులు



శోభాయాత్రను ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

- జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భక్తుల ర్యాలీలు
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, తీగుళ్ల పద్మారావుగౌడ్, ముఠా గోపాల్

సికింద్రాబాద్,ఏప్రిల్ 11 : హనుమాన్ జయంతిని సికింద్రాబాద్‌లో నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచి హనుమాన్ ఆలయాలు,రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎక్కడ చూసిన కాషాయ జెండాలు రెపరెపలాడాయి. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ శ్రీరామ్..జై హనుమాన్ జై జై హనుమాన్.. రామ లక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్ కీ.. అంటూ భక్తులు నినాదాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.

- బన్సీలాల్ పేట్: బన్సీలాల్ పేట్ చౌరస్తాలో వీర హనుమాన్ విజయ యాత్ర ఊరేగింపు కోసం కొంగర సతీశ్ ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలకు ఎమ్మెల్యే తలసాని పూజలు నిర్వహించారు.
- ముషీరాబాద్: జైశ్రీరామ్.. రామభక్త హనుమాన్ కీ జై అంటూ హనుమాన్ నామస్మరణతో పలు దేవాలయాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- చిక్కడపల్లి: చిక్కడపల్లి శ్రీ వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు దర్శించుకున్నారు.
- బేగంపేట్ : హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం లష్కర్‌లో వైభవంగా నిర్వహించారు. జై శ్రీరాం.. జైజై శ్రీరాం.. పవనసుత హనుమాన్ కీ జై అంటూ యువత కేరింతలతో పుర వీధులు హోరెత్తించారు. బేగంపేటలోని ఎస్పీ రోడ్డులోని వీర హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసా యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
- ఉస్మానియా యూనివర్సిటీ: హనుమాన్ జయంతి సందర్భంగా తార్నాక, మెట్టుగూడ, బౌద్ధ నగర్ డివిజన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. లాలాపేట్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- అడ్డగుట్ట: అడ్డగుట్ట ఏ సెక్షన్, తుకారాం గేట్, శ్రీ పహాడీ హనుమాన్ ఆలయంలో, కొండారెడ్డి నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు.
- బొల్లారం: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం బోయిన్‌పల్లి బొల్లారం, తిరుమలగిరిలో పలు దేవాలయాల్లో పూజలు వైభవంగా నిర్వహించారు.
- చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ హాజరయ్యారు.
- మారేడ్‌పల్లి: మోండా డివిజన్ లోని శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- చిక్కడపల్లి: హనుమాన్ శోభాయాత్ర ఆర్టీసీ క్రాస్ స్పోర్ట్స్‌లో శనివారం అట్టహాసంగా సాగింది. శోభా యాత్ర ఆర్టీసి క్రాస్ స్పోర్ట్స్‌కు చేరుకోగానే ప్రజలు ఘనస్వాగతం పలికారు. జైశ్రీరామ్ అంటూ కార్యకర్తలు, ప్రజలు పెద్దపెట్టున నినాదాలిచ్చారు.
- కవాడిగూడ: కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్‌ల పరిధిలోని ప్రజలు హనుమాన్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దోమలగూడ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ పాల్గొని పూజలు నిర్వహించారు.
- బొల్లారం: హనుమాన్ జయంతి సందర్భంగా తాడ్ బండ్ హనుమాన్ దేవాలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు,హనుమాన్ చాలీసా పారాయణాలతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రముఖ సినీనటి, ఐపీఎల్ పంజాబ్ కింగ్స్ జట్టు యజమాని ప్రీతి జింట తాడ్ బండ్ కు వచ్చారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రీతి జింట ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శోభాయాత్రలో హనుమాన్ వేషధారణలో చిన్నారులు



బన్సీలాల్ పేట్ లో హనుమాన్ శోభాయాత్ర వేదికపై పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



మారుతి సంఘం పూజలో పాల్గొన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్ హేమ తదితరులు



బోయిన్ పల్లి ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో అన్నం వడ్డిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి



స్వాగత వేదిక వద్ద తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు కిరణ్మయి, అరుణ గౌడ్ తదితరులు



చిక్కడపల్లిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



నార్తలాలాగూడలోని వీరహనుమాన్ ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తున్న మోహన్



రాంనగర్‌లో హనుమాన్ జయంతి శోభా యాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి



గాంధీనగర్ గాంధీ జైన్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ



బొల్లారం శ్రీ సాయి హనుమాన్ కుటీయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు



హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగా పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బింగి నవీన్



రాంనగర్ ఈ సేవ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్ఎన్ శ్రీనివాసరావు, వెంకట్రాంరెడ్డి



కాకాగూడలోని హనుమాన్ ఆలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సామాజిక వేత్త తేలుకుంట సతీశ్ గుప్తా



సీతాఫల్‌మండిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, ఏసీపీ జైపాల్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు అనుదీప్, రమేశ్ గౌడ్ తదితరులు



శోభా యాత్రలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్ ముదిరాజ్, నాయకులు భిక్షపతి, రాజేశ్, రమేశ్ ముదిరాజ్,దినేశ్

## విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



ఉస్మానియా యూనివర్సిటీ: మారుతున్న యుగానికి అనుగుణంగా విద్యార్థులు మారి నూతన సాంకేతికతను నేర్చుకోవాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏజీఎం చక్రవర్తి పిలుపునిచ్చారు. అప్పుడే విస్తృత ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో వార్షిక మేనేజ్‌మెంట్ ఫీట్ 'బ్లిట్జ్‌గ్రెగ్– 2కే25' ను నిర్వహిస్తున్నారు. 'ఫ్యూచర్ ప్రెన్యూర్ షిప్ – క్రియేటింగ్ లీడర్స్ ఆఫ్‌టుమారో' అని థీమ్ తో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల కార్యక్రమ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చక్రవర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపార నాయకత్వాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ శ్రీ రాములు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సమున్నత, ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, డాక్టర్ విద్యాసాగర్, విద్యార్థి నిర్వాహకులు సుమంత్, నిహాల్షా, శివానీ, మిథిలేశ్ పాల్గొన్నారు.



## బైసాఖి వేడుకలకు ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం

అమీర్‌పేట్, ఏప్రిల్ 12 : గురుద్వారా ప్రబంధ కమిటీ అమీర్‌పేట్ ఆధ్వర్యంలో 328 వ కల్సపంత్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న బైసాఖి వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ శనివారం ప్రబంధ కమిటీ ప్రతినిధులు అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ శేషు కుమారితో కలిసి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వాన పత్రికను అందజేశారు

**గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్‌లో..**

అమీర్‌పేట్ : ఖల్సా వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్‌లో మూడు రోజుల పాటు జరగనున్న బైసాఖి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సిక్కు మత గురువులు మంత్రోచ్చరణ చేస్తూ రూపొందించిన పవిత్ర జలాన్ని అధికారికంగా సిక్కు మతాన్ని స్వీకరిస్తున్న వారికి అందించారు. అంతకు ముందు ఉదయం 5.30 గంటల నుంచి భాయ్ సతీందర్ పాల్సింగ్ జిగాద్రి వారితో కీర్తనలు కొనసాగాయి. సాయంత్రం 4.30 గంటల నుంచి గురుగ్రంథ్ ఊరేగింపు కొనసాగుతుందనిన్నారు.

## చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదు

చిక్కడపల్లి, ఏప్రిల్ 12: న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదని, తాజా ప్రతిపాదనలు ప్రమాదకరంని 1961 చట్టాన్నే కొనసాగించాలి. విదేశీ లాయర్లను అనుమతించవద్దని ఐలు రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన న్యాయవాదుల (సవరణ చట్టం) 2025 బిల్లులోని పలు అంశాలను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.సమావేశంలో ఐలు నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, వెంకటేష్, శర్మ, వేణుగోపాల్, రమేశ్ కుమార్ మక్కడ్ తదితరులు పాల్గొన్నారు.




## మహంకాళి ఆలయంలో చండీ హోమం

బేగంపేట్ ఏప్రిల్ 12: పౌర్ణమి, హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో చండీ హోమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ గుత్తా మనోహరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ హోమంలో సుమారుగా 150 కి పైగా భక్తులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్

ఉస్మానియా యూనివర్సిటీ: తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టీమ్ షటిల్ స్మాషర్స్ బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ సీజన్–2 బహుమతుల ప్రదానోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హాజరయ్యారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం




బేగంపేట్ ఏప్రిల్ 12: ప్రముఖ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ శ్రీ శక్తి బేగంపేట్ 31వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా శ్రీకాంత్ వాఖర్కర్ – పార్క్ హయత్ హోటల్ జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యాటక, ఆతిథ్య రంగానికి ప్రాధాన్యత పెరుగుతుందని, ఆయా రంగాల్లోని అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీ శక్తి గ్రూప్ చైర్మన్ శ్రీ డి వి మనోహర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి సత్యా పింజల డైరెక్టర్ శ్రీమతి యమునా రంగారావు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అనితాచంద్రన్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

**(MISPLACE OF DOCUMENT)**

General Public hereby informed that my client **Mrs. SHIELA JOHN, W/o Late S.B.DINAKAR JOHN,** Aged about: 76 years, Occ: Housewife, R/o H.No: 37/B, East Marredpally, Secunderabad -500026, **Telangana. AADHAAR NO. 6750 4765 6304, Cell. 7093958634.**

My client while house shifting from Rent House to Own house on 10-01-2025. I have lost the Original Regd Sale Deed Doct No. 943/2000, dated: 09-06-2000, Regd at SRO Bowenpally, Secunderabad, related to Flat No. 11, Two Bed Room on Third Floor, constructed on Plot No. 32, of KRUPA ARADHANA Apartments, of House No. 10-3-49/A, PTIN NO. 1181005321, admeasuring U/D/S 35.71 Sq Yds or 29.85 Sq Mtrs,(out of total land admeasuring 500.00 Sq Yds or 418 Sq Mtrs), with a plinth area of 975 Sft RCC, under Sy No. 67 & 69, situated at LIC Colony, Bholakpur Village, Boosareddyguda, Secunderabad Cantonment and bounded by North: Open to Sky, South: Flat No. 12, East: Neighbours House, West: Corridor & Flat No. 12-B. And I could not traced out the above said Original document on due verification by my client.

Any person found the above said documents may kindly handed over to the undersigned and he will be awarded suitably. In case of any misuse of the above said documents he will be punishable under the law of land.

Sd/- **R VIJAY BHASKER,**
B.Com, L.L.M, (I.P.R), PGDIPR, IPM
Off: Vajpaiyee Nagar, Neredmet, Malkajgiri, Hyderabad. **Mob: 9849841623**